అన్నదానాలు



మహబూబాబాద్ రూరల్: సాయిబాబా గుడి రోడ్డులో వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న మహిళలు

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేశుడి మండపాల వద్ద ఆదివారం నిర్వాహకులు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ప్రముఖులు అన్నదానం ప్రారంభించారు. మండలపాల వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన పూజలు చేశారు. భక్తుల సందడితో వినాయక మండలపాల వద్ద పండగ వాతావరణం నెలకొంది. - సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్: అన్నదానం ప్రారంభిస్తున్న కౌన్సిలర్ స్వాతి



మరిపెడ రూరల్: తండధర్మారంలో అన్నదానం ప్రారంభిస్తున్న మహబూబ్‌నగర్ కలెక్టర్ రవి



గూడూరు: పోలీసుస్టేషన్‌లో అన్నదానం చేస్తున్న పోలీసులు



బయ్యారం: బొడ్రాయి బజార్‌లో అన్నదానం



గార్ల: పినిరెడ్డిగూడెంలో విరాళం అందజేస్తున్న యాకూబ్‌పాషా



కేసముద్రం: హోమగుండం పూజల్లో పాల్గొన్న దంపతులు



చిన్నగూడూరు: పూజలో పాల్గొన్న ములుగు డిప్యూటీ కలెక్టర్ వెంకన్న



మహబూబాబాద్: అన్నప్రసాద వితరణ ప్రారభిస్తున్న డీఎస్పీ సత్యనారాయణ



మరిపెడ: అన్నదానం చేస్తున్న నవీన్



డోర్నకల్: పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

క్లుప్తంగా

సమస్యల పరిష్కారానికి కృషి



మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలో 29వ వార్డులోని మందుల బజార్‌లో రూ.7లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆదివారం చైర్మన్ ప్రారంభించారు. కార్యక్రమంలో సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య, ఏఈ సురేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే సీసీ రోడ్లకు మహర్దశ

దంతాలపల్లి: సీఎం కేసీఆర్ పాలనలోనే మారుమూల గ్రామాల్లో సీసీ రోడ్లకు మహర్దశ పట్టిందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వేకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో ప్రత్యేక అభివృద్ధి నిధులతో మంజూరైన రూ.10లక్షల వ్యయంతో, నియోజకవర్గ అభివృద్ధి నిధులతో మంజూరైన రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్లను ఆదివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ అల్లం కృష్ణ, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తండ పెద్ద రామన్న, సహకార సంఘం చైర్మన్ సంపెట రాము, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ ఒల్గాద్రి మల్లారెడ్డి, ఎంపీటీసీ సభ్యులువెంకన్న, ఉపసర్పంచ్ సత్తమ్మ, పాల్గొన్నారు.

యాకమ్మకు పురస్కారం



మహబూబాబాద్ అర్బన్: కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న డాక్టర్ తాళ్లపల్లి యాకమ్మకు తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్ వారు సాహిత్యంలో వివిధ విభాగాల కింద పురస్కారం 2023వ సంవత్సరానికి మహిళా కథా రచయితల విభాగంలో యాకమ్మ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయం డాక్టర్ యాకమ్మకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ చిట్ల పార్థసారథి, అక్షయ వ్యవస్థాపకురాలు అయినంపూడి శ్రీలక్ష్మి, బండారు అచ్చమాంబ పురస్కారంతో ఘనంగా సత్కరించారు.

పార్టీలకతీతంగా కుట్టు మిషన్లు ఇవ్వాలి



పెద్దవంగర: పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి కుట్టు మిషన్లు అందజేయాలని బొమ్మకల్లు గ్రామానికి చెందిన మహిళలు డిమాండ్ చేశారు. కుట్టు మిషన్లు ఇవ్వలేదంటూ ఆదివారం మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. కేవలం అధికార పార్టీకి చెందిన మహిళలకే కుట్టు మిషన్లు అందజేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో నిమ్మల శ్రావిక, బీసు సునీత, ఎస్కే సలీమా, భద్రమ్మ, పద్మ, సువర్ణ, మంజుల, మల్లమ్మ, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

రాధాష్టమి వేడుకలు



మహబూబాబాద్ రూరల్: రాధా అమ్మవారి జన్మదినోత్సవం (రాధాష్టమి) సందర్భంగా జిల్లా కేంద్రంలోని మహేశ్వరీ భవన్‌లో శనివారం రాత్రి మార్వాడీ సమాజ్, సఖీ మండలి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వరంగల్ పట్టణానికి చెందిన ప్రముఖ ప్రవచకులు పవన్ మాలోదియా మహారాజ్ హాజరై రాధాకృష్ణ భగవానులకు పూజలు చేసి రాధాష్టమి విశిష్టతపై భక్తులకు వివరించారు. కార్యక్రమంలో పద్మ, అరుణ ఝువర్, సునీతా మాల్పాని, లీలా అసోపా, వినీతా ఆసోపా, ప్రమీల బియాని, మంగళ లోయ, విష్ణుకాంత, భక్తులు పాల్గొన్నారు.

ఓట్ల కోసమే 'గిరిజన బంధు'

నెల్లికుదురు: గిరిజనుల ఓట్లు దండుకుని మళ్లీ సీఎం పీఠం దక్కించుకునేందుకే సీఎం కేసీఆర్ 'గిరిజనబంధు' జపం చేస్తున్నాడని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. మండలంలోని బంజర గ్రామంలో ఆదివారం సాయంత్రం పల్లె పల్లెకు బీజే, ఇంటింటికీ హుస్సేన్ నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్ర కొనసాగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచందర్‌రావు, నాయకులు సిద్ధార్థరెడ్డి, చందు రాజు, రమేష్ పాల్గొన్నారు.

సీపీఐ పోరాట ఫలితమే బైపాస్ రోడ్డు నిర్మాణం

మరిపెడ రూరల్: సీపీఐ చేస్తున్న పోరాటం ఫలితంగానే నీలికుర్తి గ్రామంలో బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగిందని సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. మండలంలోని నీలికుర్తిగ గ్రామంలో నూతనంగా నిర్మించిన బైపాస్ రోడ్డును సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీలికుర్తి గ్రామంలోని ప్రధాన రహదారి కేవలం 8ఫీట్లు మాత్రమే ఉండడంతో గ్రామస్తులు ఇంతకాలం ఇబ్బందులు పడ్డారన్నారు. 30 ఫీట్ల బైపాస్ రోడ్డు నిర్మించిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సీపీఐ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పరామర్శ

డోర్నకల్: వార్డు కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మి ఇంట్లో ఇటీవల చోరీ జరిగి బంగారం, నగదు చోరీకి గురయింది. ఎమ్మెల్యే రెడ్యానాయక్ బాధితుల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించాడు. ఒకటో వార్డు కౌన్సిలర్ కొండేటి హేమచంద్రశేఖర్ తండ్రి స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే హేమచంద్రశేఖర్‌తోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించాడు. రిటైర్డ్ రైల్వే ఉద్యోగి సుంకు కృష్ణారావు అనారోగ్యానికి గురై ఇంటి వద్ద చికిత్స పొందుతుడగా ఎమ్మెల్యే కృష్ణారావును పరామర్శించారు.

సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవంగర: జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని రామ ఉపేందర్ గార్డెన్‌లో మేగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతి యువకులు హాజరుకావాలన్నారు. ఉదయం 8గంటలకు రిజిస్ట్రేషన్‌కు హాజరుకావాలని తెలిపారు. సంబంధిత సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

'సత్యశోధక్ సమాజ్' స్థాపన దినోత్సవం



నెహ్రూసెంటర్: పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కేసముద్రం: నివాళులర్పిస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్: భారతదేశంలో ఉన్న కుల నిర్మూలనకు ఉద్యమించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న పిలుపునిచ్చారు. పూలే స్థాపించిన సత్యశోధక్ 150వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆదివారం నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి హెచ్.లింగన్న, సబ్ డివిజన్ కార్యదర్శి ఎస్‌కె బాబన్న, సామ పాపయ్య, తెల్లబోయిన లక్ష్మయ్య, యాకయ్య పాల్గొన్నారు. కుల నిర్మూలనకు పూలే చూపిన మార్గం అనుసరణీయమని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న అన్నారు. కుల నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, ములుకూరి జగ్గన్న, ముంజంపల్లి వీరన్న, సూర్యం, వెంకటేశ్వర్లు, యాకయ్య పాల్గొన్నారు.

కేసముద్రం: దోపిడీ లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, అప్పుడే మహాత్మా జ్యోతిరావు పూలే కన్న కలలు నిజమవుతాయని సీపీఐ(ఎంఎల్)న్యూడెమొక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ అన్నారు. సత్యశోధక్ సమాజ్ స్థాపన దినోత్సవం సందర్భంగా జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కొట్టం అంజయ్య, బట్టు నాగేశ్వర్‌రావు, బట్టమేకల రాజు, బండిరాజు, రమేష్, వెంకన్న, శ్రీను, సోహన్ పాల్గొన్నారు.

బయ్యారం: పూలే దంపతులు సత్యశోధక్ సమాజ్ సంస్థను ఏర్పాటు చేసి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం బయ్యారంలోని వారి విగ్రహాలకు పలు కులసంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ జనసభ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌని భాస్కర్, కొమిరె వెంకన్న, బీసీ జనసభ, సేవాలాల్‌సేన, గోవర్ధన్, రవినాయక్, రాజేష్ పాల్గొన్నారు.

దంపతులపై దాడి

మరిపెడ రూరల్: ఆర్‌ఎంపీ వైద్యుడి దంపతులపై ఓ కుటుంబ సభ్యుల దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బాల్నిధర్మారంలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితులు, స్థానికుల కథనం ప్రకారం... బాల్నిధార్మరం శివారు వ్యవసాయ క్షేత్రాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేయించే విషయంలో రెండు కుటుంబాల మధ్య గొడవలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో ఆర్‌ఎంపీ వైద్యుడు కుమ్మరికుంట్ల వెంకన్న, సీతమ్మ దంపతులు తమ వాట కింద డబ్బులు ఇస్తామని చెప్పారు. అయిప్పటికీ వినకుండా ఆగ్రహంతో అదే గ్రామానికి చెందిన తోట రాములు, అతని భార్య తోట నాగమ్మ, కుమారుడు తోట రాకేష్‌లు ముగ్గురు కలిసి రాళ్లు, కర్రలతో దాడి చేసి ఆర్‌ఎంపీ దంపతులకు తీవ్రంగా గాయపర్చారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

రేషన్‌బియ్యం పట్టివేత

కేసముద్రం: అక్రమంగా ఓ ఇంట్లో నిల్వచేసిన 12 క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలోని కల్వల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన శ్రీరాం రమేష్ అనే వ్యక్తి తనఇంట్లో 24 బస్తాల రేషన్‌బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేశారు. సమాచారం మేరకు పోలీసులు ఆ ఇంట్లో తనిఖీ చేసి, లభ్యమైన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కుక్కల దాడిలో వ్యక్తికి గాయాలు

కేసముద్రం: కుక్కల దాడిలో ఓ వ్యక్తి కాలికి తీవ్ర గాయమైన సంఘటన ఇనుగుర్తి మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కన్న రాజయ్య అనే వ్యక్తి, పని నిమిత్తం రోడ్డుపై వెళ్తుండగా, ఒక్కసారిగా నాలుగు కుక్కలు అతన్ని వెంబడించి, దాడికి పాల్పడ్డాయి. దీంతో ఎడమకాలుపై తీవ్ర గాయాలు కావడంతో రక్తస్రావమైంది. స్థానిక పీహెచ్‌సీలో రాజయ్యకు వైద్యులు ప్రథమ చికిత్స చేసి, టీకా ఇచ్చారు.

సవరణ లేకుండా మహిళా రిజర్వేషన్ బిల్లు



మాట్లాడుతున్న ఊకే పద్మ

నెహ్రూసెంటర్: ఓబీసీ, మైనార్టీ సవరణ లేకుండా మహిళా రిజర్వేషన్ బిల్లును పాత రిజర్వేషన్ల ప్రకారం యథావిధిగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊకే పద్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని న్యూడెమొక్రసీ కార్యాలయంలో సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా పద్మ మాట్లాడుతూ.. 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లులో ఇప్పటికే అమలవుతున్న రిజర్వేషన్లు తప్ప బహుజన, మైనార్టీ కులాల్లోని మహిళలకు ప్రాతినిధ్యం లేదన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న హింస, వివక్ష, సామాజిక అణిచివేత అంశాలను చర్చించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించడానికి మహిళలకు చట్టసభల్లో సమ భాగస్వామ్యం కల్పించాలన్నారు. సమావేశంలో బిన్నమ్మ, శారద, మీనమ్మ, రమా, అనసూయ, యశోద పాల్గొన్నారు.

ధ్వంసమైన బ్రిడ్జిని పునరుద్ధరించాలి

మరిపెడ రూరల్: మండలంలోని తానంచర్ల శివారు పాలేరు వాగుపై ఇటీవల వర్షాలకు కొట్టుకపోయి పూర్తిగా ధ్వంసమైన బ్రిడ్జిని వెంటనే పునరుద్ధరించాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ ఎల్. విజయ్‌కాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మరిపెడ మండలం తానంచర్ల శివారు ధ్వంసమైన పాలేరు వాగు బ్రిడ్జిని బీఎస్పీ ఆధ్వర్యంలో ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాలేరు వాగుపై గతంలో నిర్మించిన బ్రిడ్జి పూర్తిగా ధ్వంసమైందన్నారు. దీంతో పలు గ్రామాల ప్రజలు రాకపోకలు బంద్ కావడంతో తీవ్ర ఇబ్బందులు పాడుతున్నారన్నారు. మండల కేంద్రానికి వెళ్లే పలు గ్రామాల ప్రజలు చుట్టు తిరిగి సూర్యాపేట జిల్లా గ్రామాల మీదుగా రావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు తగరం నాగన్న, ఐతం ఉపేందర్, భాషిపంగు మహేందర్, పోలెపాక ప్రవీణ్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరలేదు'



మాట్లాడుతున్న శ్రీనివాస్

పెద్దవంగర: కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ బీఆర్ఎస్‌లో చేరలేదని జిల్లా సీనియర్ నాయకులు దుంపల శ్యామ్, తోటకూరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల మండలంలోని అవుతాపురం, ఉప్పరగూడెం గ్రామాల్లో నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రి సమక్షంలో చేరని ప్రచారం చేసుకోవడంలో నిజం లేదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలకే కండువాలు కప్పి కాంగ్రెస్ కార్యకర్తలుగా పేర్కొనడం తగదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముద్దసాని సురేష్, వడ్డెకొత్తపల్లి మాజీ సర్పంచ్ జాటోతు వెంకన్న, మురళి గౌడ్, సతీష్, శ్రీనివాస్, ఉప్పలయ్య, రఘు, రమేష, యాకన్న పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల దీక్ష



మరిపెడ: దీక్షలో పాల్గొన్న అంగన్‌వాడీలు

మరిపెడ: అంగన్‌వాడీలు చేపట్టిన దీక్ష ఆదివారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. దీక్షకు తొర్రూరు కోర్టు న్యాయవాది బానోతు లాలునాయక్ మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

కేసముద్రం: అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్‌ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆదివారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టింపులేకుండా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, హెల్పర్స్ హేమలత, మంగమ్మ, రజిని, నాగేంద్ర, సుగుణ, భారతి, ఎల్లమ్మ, వీరమ్మ, సుధా, నాయకులు నర్సయ్య, వెంకన్న, ఏసు, తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ రుణం తీర్చుకుందాం



గూడూరు: తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టిన సోనియాగాంధీ రుణం కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టి తీర్చుకుందామని మానుకోట నియోజకవర్గ నాయకుడు రాయపురం సాంబయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన తన అనుచరగణంతో గ్యారంటీ పథకాల కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, ప్రశాంత్, ఎల్లేష్, పాపయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

దళితులందరికీ 'దళితబంధు' ఇవ్వాలి



మాట్లాడుతున్న మోహన్

చిన్నగూడూరు: దళితులందరికీ దళితబంధు వంద శాతం ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గునిగంటి మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు దళితబంధులో ఒక యూనిట్‌కు పదిమంది చొప్పున సెలెక్ట్ చేస్తూ దళిత లబ్ధిదారుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. గృహలక్ష్మి, రేషన్‌కార్డులు లబ్ధిదారులకు అందడం లేదన్నారు. సంక్షేమ పథకాలు తక్షణమే ప్రజలకు మంజూరయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుధాకర్, లింగయ్య, వెంకన్న, వీరమల్లు, లింగన్న, ఎల్లయ్య, నాగన్న, మల్లప్ప ఉన్నారు.

దేశభక్తి పెంపొందించడం బీవీపీ లక్ష్యం



రాష్ట్ర స్థాయి బృంద గీతాల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

మహబూబాబాద్ రూరల్: విద్యార్థులలో జాతీయత, దేశభక్తి, సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించాలనేది భారత్ వికాస్ పరిషత్ ప్రధాన ఉద్దేశమని బీవీపీ సౌత్ రీజియన్ సంస్కార్ కన్వీనర్ నలసాని ప్రభాకర్ రెడ్డి అన్నారు. భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ ప్రాంతం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి బృంద గీతాల పోటీలు ఆదివారం హైదరాబాదులో నిర్వహించారు. ఈ పోటీల్లో మానుకోట శాఖ తరపున జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థులు, గైడ్ టీచర్ వసంత, లక్ష్మి, మహాత్మా జ్యోతిరావు పూలే విద్యార్థులు, గైడ్ టీచర్ వనజ పాల్గొన్నారు.


పాషా మరణం తీరనిలోటు



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

బయ్యారం: హక్కుల సాధన కోసం బలమైన ప్రతిఘటన పోరాటాలను నిర్మించడమే అమరుడు ముఖ్తార్‌పాషాకు నిజమైన నివాళి అని న్యూడెమొక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు. పాషా 3వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండలంలోని అల్లిగూడెంలో నిర్వహించిన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నలభై సంవత్సరాలపాటు విద్యార్థి, కార్మిక రంగ సమస్యలపై పాషా రాజీలేని పోరాటాలు నిర్వహించారన్నారు. పాషా మరణం పార్టీతో పాటు ప్రజానీకానికి తీరనిలోటు అన్నారు. ఈ సభలో ఎన్డీ(యతీంద్రకుమార్ వర్గం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు మధు, పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, నాయకులు మురళీకృష్ణ, పొమ్మయ్య, నాగేశ్వరరావు, నరసింహ, సుభద్ర, లింగన్న, సమ్మన్న పాల్గొన్నారు.

పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



నెహ్రూసెంటర్: జిల్లాలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేష్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో సంఘం జిల్లా సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా జెర్రిపోతుల వెంకన్నగౌడ్, ఉపాధ్యక్షుడిగా రాంపల్లి రవిగౌడ్, మండ శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఆనెపురం వెంకన్నగౌడ్, గౌరవ సలహాదారులుగా బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్, కోశాధికారిగా జలగం వెంకన్నగౌడ్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా సమ్మెట వెంకన్నగౌడ్, గునిగంటి కమలాకర్‌గౌడ్ ఎన్నికయ్యారు.